

# ప్రమదావన

మధ్యాహ్నం పన్నెండు గంటలు దాటింది. పుట్టింటికి బయలుదేరుతున్న మా ఆవిడను రైలెక్కించాలి కాబట్టి ఆఫీసులో పర్మిషన్ తీసుకుని ఇంటికి బయలుదేరాను. 'పొద్దుటినుంచి సర్దుతూనే ఉంది సామానులు తనతో తీసుకెళ్ళేవి. ఇంకా ఆ సర్దుడు పూర్తయినట్టు లేదు.' ఇంట్లోంచి ఏవేవో చప్పుళ్ళు వినపడుతూంటే లోపలి కడుగు పెడుతూ అనుకున్నాను.

"ఏమిటోయ్—చాలా ఇబ్బంది పడుతున్నట్టుగా ఉన్నావు" హడావుడిగా అటూ ఇటూ తిరుగుతున్న మా ఆవిడను చూసి అడిగాను, పక్కనే ఉన్న సోఫా లో కూర్చుంటూ. "హా అలా కదలకుండా కూర్చుని అదేంటి ఇదేంటి అంటూ అడగకపోతే కాస్త సాయం చెయ్యొచ్చుగా?" రోహిణి నామీద ఒక విసురు విసిరింది, మొహం మీద పడుతున్న జుట్టును వెనక్కి తోసుకుంటూ.

"గుడ్! ఆలోచన బాగానే ఉందనుకో కాని....." నామాట పూర్తవకుండానే మా ఆవిడ—"కాని ఏముంటుంది లెండి, ఎటొచ్చీ ఒళ్ళు ఒంగదు. అంతేగా" టకీమని అనేసింది!

అలా దురుసుగా మాట్లాడే మా ఆవిడనుచూస్తే నాకు ఒక పక్క కోపం వచ్చింది. అయినా, ఎన్నిసార్లు చెప్పినా ఆ నోటి దురుసు తగ్గించుకోదు. అది మా ఆవిడకు ఉన్న చెడ్డ అలవాటు. ఏమీ చెయ్యలేక సర్దుకు పోతూండడం అలవాటు చేసుకున్నాను.

"కాస్త సహాయం చెయ్యమని అడిగినా కూడా మనసు ఒప్పటంలేని మనుషులనుఏమనాలోఏమిటో?" మాట్లాడకుండా అలాగే కూర్చున్న నన్ను చూస్తూ తనలోతనే అనుకుంటూ సామాన్లను అక్కడి నుంచి ఇక్కడికి, ఇక్కడినుంచి అక్కడకు మారుస్తోంది. అయినా ఆవిడ మాటకు నేను సమాధానం చెప్పకుండా మా ఆవిడను పరిశీలనగా చూస్తూ కూర్చున్నాను తక్కువ సామానుతో సుఖంగా ప్రయాణం మా ఆవిడ ఎప్పుడూ చేస్తుందా అనుకుంటూ.

అటూ ఇటూ తిరిగేస్తూనే సహాయం చెయ్యనందుకు నాకేసి అప్పుడప్పుడు తినేసేలా చూస్తోంది మా ఆవిడ. "చూడు బుజ్జిలూ! సామాను సర్దటంలో నీకు సాయపడదామనే ఉంది! కాని, నీకు సాయం చేస్తున్నాను కదాని ఇంకా ఎక్కువ సామాను చేరతాయి ప్రయాణంలో!" అతి మామూలుగా నిజం చెప్పాను. "నేను పట్టుకెళ్ళేవి మా వాళ్ళు నాకిచ్చిన వస్తువులే. మీ సొమ్ము నేనేమీ మోసుకుపోటంలేదు!" మళ్ళీ ఒక విసురు. "అంటే పుట్టింటికెళ్ళేటప్పుడు ఇంత ఎక్కువ సామానుతో మీ ఇంటి దగ్గర అతి భారంగా ఆపసోపాలు పడుతూ రిక్షా దిగాలన్నమాట." నా జవాబుకు తను ఏమీ మాట్లాడలేదు. కాస్సేపాగినాకేసి చూస్తూ "ఏమండీ!మిమ్మల్ని ఒక మాట అడగనా!" అంది.

"ఏమిటది?" అని అడిగాను. మా ఆవిడ నా పక్కనే కూర్చుని నాచేతిని నిమురుతూ—

"ఏం లేదు. నాతోపాటు మీరూ రాకూడదు?" ఎంతో సౌమ్యంగా గారాలుపోతూ అడిగింది! అప్పుడు నా జవాబు ఎలా ఉంటుందో అన్న ఆరాటం కూడా మా ఆవిడ మొహంలో స్పష్టమవుతోంది. ఒక్కసారి సోఫాలో సర్దుకు కూర్చున్నాను. "నాకిప్పుడు సెలవు దొరకదు." ముభావంగా సమాధానం చెప్పాను.

"అసలు మీరు సెలవు పెడితేకదా దొరకటానికి? అయినా మీ ఆఫీసులో మీరొక్కరే పనిచేస్తున్నారా, ఏమిటండీ, నాకు తెలీకడుగుతాను" విసుగ్గా అడిగింది. "అయినా, సెలవు పెట్టి పెళ్ళాంతో అత్తవారింటికి వెళ్ళటం అంత బుద్ధిలేని పని మరొకటి లేదు! సరేసరే త్వరగా తెములు రైలుకి టైమవుతోంది." రిస్ట్‌వాచీ చూసుకుంటూ అక్కడినుంచి లేచి వీధిలో కొచ్చేశాను.

"ఇదిగో కాఫీ త్రాగండి"ఒక పావుగంట అయ్యాక కాఫీ కప్పు నా టేబిలుమీద పెట్టి ముభావంగా లోపలికెళ్ళిపోయింది. మా ఇంటికి రండి అని తను పిలవటం, నేను రానని ఖండితంగా చెప్పటం నాకూ కొత్తకాదు, వినటం తనకీ కొత్తకాదు. అటువంటప్పుడు మా ఇద్దరి మధ్య వాతావరణం చాలా స్తబ్దంగా ఉంటుంది! ఏది ఏమైనా తను ఎన్నిసార్లు వాళ్ళింటికి వెళతానన్నా డబ్బు ఖర్చు అని అనుకోకుండా మా ఆవిడను పంపించగలను కాని, నేను మాత్రం మా అత్తారింటికి వెళ్ళను. పెళ్ళాంవి నాకవిపించదు. పెళ్ళయిన మూడో రోజునే ఈ నిర్ణయం తీసుకున్నాను. ఒకసారి తీసుకున్న నిర్ణయం మార్చుకోవటం ఎప్పటికీ జరగదు. అది నా మనస్తత్వం.

"ఏమండి ఇలా ఒకసారి వస్తారా!" లోపలినుంచి మా ఆవిడ పిలుపుతో నా ఆలోచనలు కట్టిపెట్టి లోపలికెళ్ళాను.

"ఏమిటోయ్ పిలిచావు. ఏం నీకు చీర ఏమైనా కట్టాలా?" వాతావరణం తేలిక చేస్తూ అడిగాను. "ఛీ పొండి వీధిలో నుంచుని ఏమిటా మాటలు" మా ఆవిడ చిరుకోపం! "ఆదేమిటి లోపలికొచ్చి అడుగుతున్నానుగా, చీర కట్టుకోవటం కుదరటం లేదా" మరోసారి అదేమాట అన్నాను! ఇంకా అలాగే అడుగుతున్న నన్నుచూసి మా ఆవిడ సిగ్గుతో మెలికలు తిరిగిపోయింది, అద్దంలో తనని తాను చూసుకుంటూ!


"ఇప్పుడు నేను చెప్పే మాటలు జాగ్రత్తగా వినండి" అంది రోహిణి, పౌడరు రాసుకుని బొట్టు పెట్టుకోవటం పూర్తయిన తరవాత.

"చూడండి—నేను మా ఊరెళ్ళినా, నా దృష్టి అంతా మీమీదే ఉంటుంది. నేను లేనుకదా అని ఇంటికి ఆలస్యంగా రాకండి. వేళకు భోజనం చేస్తూ ఉండండి. అంతేగాని మాటిమాటికీ కాఫీ తాగుతూ అన్నం మానేస్తూ ఆరోగ్యం పాడుచేసుకోకండి." నేను తీసుకోవలసిన జాగ్రత్తలు వరసగా చెప్పుకుపోతుంటే నవ్వొచ్చింది నాకు. వెంటనే నా స్నేహితుడు ఉమాశంకర్ జ్ఞాపకాని కొచ్చాడు.

"ఒరేయ్ ప్రసాద్! పెళ్ళయిన తరువాత పెళ్ళాం పుట్టింటి కెళ్ళేటప్పుడు మనం తీసుకోవలసిన జాగ్రత్తలు ఒక లిస్టు చదువుతారు. అన్నీ ఓపికగా విని ఆ తరువాత ఒక కప్పు కాఫీ తాగు." మా పెళ్ళికొచ్చి వాడు నాతో సరదాగా అన్నమాటలు జ్ఞాపకాని కొచ్చాయి! "ఒరేయ్ ప్రసాద్! ఇంకో గమ్మత్తేమిటో తెలుసా? పెళ్ళయ్యాక మనం మాట్లాడటం మానేసి పెళ్ళాం చెప్పే మాటలు వినటం నేర్చుకోవాలి! అందువల్ల మనలో ఓర్పు పెరుగుతుంది!" వాడి మాటల్లో నిజం ఎంతైనా ఉంది. "ఏమండోయ్ నేచెప్పిన మాటలు వింటున్నారా! అయినా, ఎదురింటి బామ్మగారికి, పక్కవాటాలో పిన్నిగారికి, మాటమాటికీ మనింటికి పరుగెత్తుకువచ్చే లావణ్యకు కూడా చెప్పాను మీ గురించి" కాఫీ కప్పుని నాచేతి కందిస్తూ అంటూంది మా ఆవిడ.

"ఏం చెప్పావేమిటి" కప్పులో కాఫీ తాగుతూ అడిగాను. "ఏం లేదు. మిమ్మల్ని కాస్త జాగ్రత్తగా చూస్తూండమని" సామాన్లన్నీ వీధిలోకి చేరేస్తూ చెప్పింది. "పర్లేదోయ్. నన్ను జాగ్రత్తగా నేనే చూసుకోగలను. ఇంకెవ్వరూ అతి జాగ్రత్తగా చూడక్కరలేదు! తొందరగా బయలుదేరు, టైమయింది!" అంటూ జవాబు చెప్పాను. అప్పుడు మాట్లాడింది నేను కాదు నామీద నాకున్న నమ్మకం. నాలోని ఆత్మ విశ్వాసం.

రోహిణి ఊరెళ్ళిపోగానే నాలోని హడావుడి, ఒక రకమైన తొందర ఇవన్నీకూడా కనపడకుండా



# మన ఇంటి కథ

— కేశిరాజు ఫణీ ప్రసాద్

...యాయి. ఒక రకమైన బద్ధకం, నిర్లక్ష్యం చోటు ...సుకున్నాయి నాలో. ఇంట్లో అంతా నిశ్శబ్దంగా ...ండటమే కాకుండా నాలోకూడా ఒక స్తబ్దత ప్రవే...ంచింది. ఇంట్లోనే కాకుండా ఆఫీసులోకూడా నేను ...ంటరి వాడినై పోయానన్నట్టుగా అనిపిస్తోంది.

ఆరోజు శనివారం. ఆ వారానికి అదే ఆఖరిరోజు ...వటం వలన పని ఒత్తిడి ఎక్కువగానే ఉంది. గోడ ...డియారం సాయంత్రం అయిందన్నట్టుగా తెలియ...స్తూ అయిదు సార్లు గొంతు చించుకుని అరిచింది. ...ని నాపని మాత్రం పూర్తవలేదు. టేబిలు ముందు కూర్చుని చకచకా పని చేసుకుంటున్నాను.

"ఏమిటి సార్! ఇంకా పని చేస్తున్నారు! ఇంటికి త్వరగా వెళ్ళాలనిపించటం లేదా?" నాతోటి ఆఫీసరు శర్మ పలకరింపుగా అడిగాడు. సాయంత్రం అయిదు గంటల తర్వాత పనిచేయటం వట్టి తెలివి తక్కువ అనే అర్థం వినిపిస్తోంది అతని మాటల్లో. నేను సమాధానం చెప్పడానికి ప్రయత్నించాను.

"గురువుగారు ఎప్పుడెళ్ళినా ఒకటే! ఎలాగూ వాళ్ళ శ్రీమతి పుట్టింటికి కెళ్ళారుగా" మరో ఆఫీసరు కృష్ణమోహన్ అప్పుడే నాదగ్గరికొస్తూ అన్నాడు. వాళ్ళ మాటలకు సమాధానంగా ఒకసారి నవ్వి ఊరుకున్నాను. తరువాత శర్మ—"అరే ఆ విషయం మనకి తెలీలేదే. గురువుగారూ! ఇది సహించరాని విషయం. మీరిలా నిశ్శబ్దంగా ఉండిపోవటం ఏమీ బాగోలేదు" అతను అంటున్న మాటలుకాని, అతని ఆవేశం కాని నాకు ఎంతకీ అర్థం కావటం లేదు. ప్రయత్నించటం కూడా అనవసరం అని అనుకుంటున్నాను.

"అయితే గురువుగారూ! నాదో చిన్నమాట!"

"ఏమిటో చెప్పండి?" వ్రాయటం ఆపి అడిగాను శర్మని.

"అహ, ఏం లేదూ. రేపెలాగు ఆదివారం కదా! రేపు పొద్దున భోజనం కాగానే మేమంతా మీ ఇంటికి వచ్చేస్తాం. సాయంకాలం ఆరు గంటల వరకూ చక్కగా పేకాట ఆడుకొందాం. ఆటు తరవాత రాత్రి పది గంటల వరకు మందు పార్టీ చేసుకుందాం!" శర్మ మాట్లాడుతుంటే అదొక విధమైన ఉత్సాహం అతని గొంతుకలోంచి ఉప్పెనలా దుముకుతూంది.

"గుడ్! చాలా మంచి ప్రోగ్రాం వేశారు శర్మగారు. రేపు ఆదివారం ఎలా గడిపితే బావుంటుందా అని ఇందాక మన వాళ్ళందరూ తలోక విధంగా అనుకుంటున్నారు. సరే మన ప్రోగ్రాం మాట వాళ్ళందరికి చెప్పేస్తాను. వాళ్ళంతా ఉన్నారా, వెళ్ళిపోయారా!" కృష్ణప్రసాద్ శర్మని మెచ్చుకుంటూ అక్కడి నుంచి కదలబోతూంటే —"కృష్ణప్రసాద్ గారూ! ఒక్కమాట"— అతన్ని ఆగమని సైగ చేశాను.

ఇద్దరూ నాకేసి ఏమిటి సంగతి అన్నట్లుగా ఒక్కసారి చూశారు నిశ్శబ్దంగా.

"ఏం లేదు . నా కిలాంటి వంటే అసలు ఇష్టం లేదు. పైగా నాకు పేకాట ఆడటం అసలు తెలీదు. దయచేసి మరోలా అనుకోవద్దు." నా మాటలు వినగానే వాళ్ళిద్దరూ కూడా నన్ను ఒక చేతకానివాడిగా, ఒక పనికి రాని వెధవని చూసినట్టు చూసి విసుగ్గా మొహాలుపెట్టి అక్కడి నుండి వెళ్ళిపోయారు.

ఈ రోజుల్లో పెళ్ళాలకు మొగుళ్ళ మీద అర్థం లేని అనుమానాలు కలగటానికి, వాళ్ళ వ్యక్తిత్వం మీద నమ్మకం పూర్తిగా కాకపోయినా కొంచెం కొంచెం తుడిచి పెట్టుకు పోతుండటానికి ఆధారం, కారణం ఇలాంటి వాళ్ళే సుమా అని నా కనిపించింది.

ఒక్కసారి బరువుగా నిట్టూర్చి మధ్యలో ఆపేసిన పని తిరిగి మొదలెట్టాను.

ఆఫీసులో పని పూర్తి చేసి ఇంటికి వెళ్ళేటప్పటికి రాత్రి పది గంటలు దాటింది. పై జమా వేసుకుని డ్రాయింగ్ రూములో కూర్చుని ఆరోజు పేపరు చూస్తూ కూర్చున్నాను.

ఇంతలో తలుపు చప్పుడయింది. ఇంత రాత్రి వచ్చేవారు ఎవరుంటారనుకుంటూ తలుపు తీశాను. ఎదురుగుండా మా ఎదురింటి బామ్మగారు నిలబడింది. "రండి బామ్మగారు, ఏమిటిలా వచ్చారు?" లోపలికి పిలిచాను. "ఏం లేదయ్యా ప్రసాదూ! అమ్మాయి ఊరెళ్ళుతూ చెప్పింది నిన్ను జాగ్రత్తగా చూసుకోమని. అన్నట్టు భోజనం అయిందా!" అడిగింది ఆప్యాయంగా. "అయిందండి." సమాధానం చెప్పాను. "అయినా నిన్ను కలుద్దామంటే కుదరటం లేదనుకో—ఎప్పుడుచూసినా ఇంటికి తాళం పెట్టే ఉంటోంది. ఇదిగో ఇప్పుడే నువ్వొస్తుంటే చూశాను. అయినా మరీ పొద్దుపోయి రావటం మంచిది కాదయ్యా, అమ్మాయి కూడా మరీ మరీ చెప్పింది!" ఆ బామ్మగారి అనవసరమైన మందలింపుకు ఒక పక్క చిరాకనిపించింది. అయినా అప్పు ఆవిడయితేగా పైకి వ్యక్తం చెయ్యటానికి. కాస్సేపు గూడ్సు బండిలా డబ డబా చప్పుడు చేసి బామ్మగారు వెళ్ళిపోయింది.

ఆరోజు ఉదయం వీధి గదిలో కూర్చుని ఏదో రాసుకుంటున్నాను. కాస్సేపటికి కాఫీ త్రాగాలని పించింది. ఇల్లు ఊడుస్తున్న మా పని మనిషి అప్పలమ్మను పిలిచి హోటలు కెళ్ళి కాఫీ తెమ్మనిచెప్పాను. చేతిలోని చీపురు క్రింద పడేసి నాకేసి అలాగేచూస్తూ నిలబడింది. "త్వరగా వెళ్ళ" మని అంటూంటే— "అయ్యగారూ! మీరు ఇందాకనే కదటండీ కాఫీ త్రాగారు! మళ్ళీ తాగుతురా? అయినా అమ్మగారు అంటూనే ఉన్నారండి, మిమ్మల్ని మాటి మాటికీ కాఫీ త్రాగొద్దని. అయినా ఇప్పుడెందుకండి కాఫీ?" అప్పలమ్మ అధిక ప్రసంగం వినగానే ఒక్కసారి నాకు ఒళ్ళు మండిపోయింది.

"పిచ్చివాగుడు మానేసి వెళ్ళి కాఫీ తీసుకురా వెళ్ళు. వెళ్ళి పది నిముషాలలో తిరిగిరా." గట్టిగా చెప్పి అప్పలమ్మను పంపించాల్సి వచ్చింది. ఇందుకు కారణం ఎవరో మరోసారి అర్థం చేసుకున్నాను.

ఒక రోజు సాయంత్రం ఆఫీసు పని ఎక్కువగా లేకపోవటంతో ఇంటికొచ్చి కాఫీ తాగుతూ పేపరు చూస్తున్నాను. ఇంటి ముందర మోటరు సైకిలు ఆపి లోపలి కొచ్చాడు రాంమోహన్. అతను ఈ ఊళ్ళోనే మెడికల్ రెప్రజెంటేటివ్‌గా పని చేస్తున్నాడు.

"హల్లో రావోయి రా! ఏమి టీమధ్య కనపడటం మానేశావ్!" పలకరిస్తూ ఫ్లాస్కులో కాఫీ కప్పులో పోస్తూ అడిగాను! "ఇది చాలా అన్యాయం. మాస్టారూ ఊళ్ళోనే ఉన్నాను. ఎపుడొచ్చినా మీరు ఇంట్లోలేరని మీ ఇంటికి వేసిన తాళం అడక్కుండానే చెప్పేస్తోంది!" సిగరెట్ వెలిగిస్తూ అన్నాడు రాంమోహన్

"అవునోయ్. ఆఫీసులో ఇన్‌స్పెక్షన్ జరుగుతుంది. ఆఫీసులో హడావుడిగా ఉంది." నా సమాధానం వినగానే ఒక్కసారిగా నవ్వాడు. నాకు కారణం అర్థం కాలేదు.

"మాస్టారూ! ఆఫీసులో హడావుడిగా ఉందా, అక్కాయిగారు ఊళ్ళో లేరుకదాని అసలు ఇంటికే రావటం మానేస్తున్నారా?" అనవసరమైన విషయాన్ని కెలుకుతున్నాడని అనిపించి మౌనంగా ఉండిపోయాను. కాస్సేపు ఏవేవో కబుర్లు చెప్పి వెళ్ళిపోయాడు.

పెళ్ళాం పుట్టింటికెళ్ళిందంటే ఆ మొగుడిమీద, వాడి ప్రవర్తనమీద మెడమీద తలకాయ ఉన్న వాళ్ళందరికీ అనుమానం రోగం పట్టుకుంటుంది కాబోలు.

వాలో నేనే అనుకుంటూంటే—"హల్లో బావగారూ కులాసాయేనా?" గజ్జెల గుర్రంలా పరిగెత్తుకొచ్చింది మా ఇంటికి మూడిళ్ళ అవతల ఉంటున్న లావణ్య!

"ఇదిగో ఇప్పటివరకూ బాగానే ఉన్నాను. మరి నువ్వు వచ్చావుగా ఎలా ఉంటుందో!" నా సమాధానం వినగానే నవ్వేసింది. "అక్కయ్య లేదుగా, మంచి హుషారుగానే ఉంటున్నట్టున్నారు. సిగరెట్లు కాల్చేస్తూ నూ." రాంమోహన్ కాల్చి పారేసిన సిగరెట్‌ను కిటికీలోంచి అవతలకి విసిరేస్తూ అనేసింది లావణ్య.

లావణ్య మాటలు విన్న తరువాత నాకు ఏం మాట్లాడాలో తోచలేదు. సిగరెట్లు కాలిస్తే నీకెందుకు, బీరు తాగితే నీకెందుకు అనికసిగా లోపల అనుకుని.

"సర్లే ఇంతకూ వచ్చిన పనేమిటో చెప్పలేదు!" అతి ప్రయత్నంమీద మృదువుగా అడిగాను. "పెద్దగా పనేమి లేదులెండి. ఇదిగో ఈ పుస్తకం ఎప్పుడో అక్కయ్య నడిగి తీసుకున్నాను. మళ్ళీతిరిగి ఇద్దామను కుంటూంటే అక్కయ్య కాస్తా పుట్టింటి కెళ్ళింది. మీరేమో అసలు ఇంట్లోనే ఉండటం లేదుగా?" పెళ్ళాం లేదుకదా అని ఊరెమ్మట తిరుగుతున్నావురా వెధవా అనే అర్థం స్ఫురించేటట్టుగా మాట్లాడింది. "అక్కయ్య చెప్పే వెళ్ళింది లెండి అప్పుడప్పుడు మీ క్షేమ సమాచారాలు కనుక్కుంటూ ఉండమని . సరేనండీ మరి నేను వస్తాను, అక్కయ్య ఎప్పుడొస్తుందో ఏమిటో" అని అనవసరమైన వాగుడు వాగి వెళ్ళిపోయింది లావణ్య.

ప్రతి రోజూ ప్రొద్దునే నేను ఆఫీసుకి బయలుదేరేటప్పుడు, మళ్ళీ ఇంటికి వచ్చేటప్పుడు మా ప్రక్కవాటాలో ఉంటున్న పిన్నిగారు, కిటికీ దగ్గర నిలబడి చూడటం కూడా నేను గమనిస్తూనే ఉన్నాను.

## నా కవితలో

నా కవితలోని భావాలు
వెలుతురు వాన
చినుకులు

నా కవితలో వినిపించే సంగీతం
ఆర్తి హృదయానికి హాయి నొసగే
పికగానం

నా కవితలో నిర్గమించే నాట్యం
మత్తును విదిలించే ఔషధం

నా కవితలో కనుపించే చిత్రం
అంతరంగాన్ని చూపించే దర్పణం

— బద్వేలి రమేష్

## ఏడుపులూ - అద్దాలూ

ఏడుపు
నీ బాధను
చూపించే అద్దం!
ఎడతెగని ఏడుపు
ఉన్న కాసింత బాధను
ఏడింతలుగా జేసి
నిన్ను భయపెట్టించే
భూతద్దం!

— 'రఘువర్మ'

అసలు ఈ మధ్య అంతా మా ఆవిడ రోహిణి ఊరెళ్ళినప్పటి నుండి మా చుట్టుపక్కల వాళ్ళంతా నా ప్రవర్తన ఎంతో జాగ్రత్తగా పరిశీలిస్తున్నారని కూడా అర్థం చేసుకోగలిగాను. నిజానికి ఇంట్లో ఒక్కడివి ఒంటరిగా నాలుగ్గోడలమధ్య ఉంటున్నప్పటికీ నా కెదురవుతున్న పరిస్థితులను చూస్తుంటే నలుగురి మధ్య నిస్సహాయంగా నిలబడి ఉన్నాననే ఆలోచన నన్ను కొరుక్కు తినేస్తుంది.

సాయంత్రం ఆరు గంట లవుతోంది. ఆఫీసు నుంచి ఇంటికొచ్చేటప్పటికి తలుపులు తీసి ఉన్నాయి. 'ఓహో మా ఆవిడ రైలు దిగిందన్నమాట!'' అని అనుకుంటూ లోపలి కెళుతున్ననాకు—''ఏం అల్లుడు గారూ, ఒంట్లో బావుండలేదని టెలిగ్రాం ఇచ్చారు, ఎలా ఉందిప్పుడు?'' అంటూ మా మామగారు ఎదురొచ్చి ఆదుర్దగా అడిగారు. ''ప్రస్తుతం కులాసాగానే ఉన్నాను లెండి'' అని సమాధానం చెప్పి సోఫాలో కూర్చుని షూ లేసు విప్పుకోసాగాను!

''మీ టెలిగ్రాం చూడగానే ఎంత కంగారు పడిపోయానో తెలుసా? అయినా ఒంట్లో బావుండక పోయినా ఆఫీసు కెందు కెళ్ళారండి?'' మంచినీళ్ళ గ్లాసు చేతికందిస్తూ తన గుండెలోని అభిమానాన్ని గొంతుకలోకి తెచ్చుకుని గల గలా అడిగేస్తోంది మా ఆవిడ.

నేను మౌనంగా మంచినీళ్ళు తాగుతూ కూర్చున్నాను.

మా మామగారు కాస్సేపు కుశల ప్రశ్నలు వేసి నాతో మాట్లాడాలని ప్రయత్నం చేసినా, నా వైపు నుంచి సరైన సమాధానాలు రాకపోవటంతో ఇక మాట్లాడకుండా కూర్చున్నాడు. నేను సీరియస్‌గా ఉండటం చూసి మా ఆవిడ కూడా నన్ను పలకరించటానికి భయపడింది.

భోజనాల దగ్గర కూడా కాలం చాలా నిశ్శబ్దంగానే గడిచింది. ముందుగా భోంచేసి ముసలాయన వెళ్ళి డ్రాయింగ్ రూములో కూర్చున్నాడు. రోహిణి వెళ్ళి తమలపాకులు ఇచ్చి వస్తుంటే నేను ఎదురయ్యాను

''ఎందుకలాసీరియస్‌గా ఉన్నారు?'' ఆ కంఠంలో భయం గడగడ వణికింది. ఒక్కసారి సీరియస్‌గా చూసి ''డ్రాయింగ్ రూములో చెపుతాను!''సమాధానం కోసం చూడకుండా వెళ్ళి డ్రాయింగ్‌రూములో కూర్చున్నాను.

వంటింట్లో పనంతా పూర్తి చేసుకొని రోహిణి వచ్చి నా పక్కన కూర్చుంది. నేను ఆమెకు ఎదురు సోఫాలో కూర్చున్నాను.

''పెళ్ళికి ముందు, పెళ్ళికి తర వాత మన మధ్య ఉన్న పరిచయంలో నన్ను పూర్తిగా అర్థం చేసుకున్నావనుకున్నాను. ఇప్పుడు కూడా నా ప్రవర్తన మీద నీకు నమ్మకం చచ్చిపోలేదనుకుంటాను. అవునా?'' రోహిణిని సూటిగా చూస్తూ అడిగాను.

''అవును!'' అతి మెల్లిగా వచ్చింది, మా ఆవిడ గొంతులోంచి మాట! ''నువ్వున్నప్పుడు లేనప్పుడు కూడా నా అలవాట్లు, నా ప్రవర్తన ఒక్కలాగే ఉంటాయనే నమ్మకం నీలో చచ్చిపోవటానికి కారణం ఏమను? ఏమిటి?''

''ఈవిషయం మీరింత సీరియస్‌గా తీసుకుంటారని నేననుకోలేదు. ఏదో చుట్టుపక్కల వాళ్ళకి కాస్త నిమ్మళ్ళి చూస్తూ ఉండమని మాట వరసకు చెప్పాను.' రోహిణి తనను తాను సమర్థించుకోవటానికి విశ్వప్రయత్నం చేస్తోంది!

''అలా జరగలేదు. నువ్వు అనుకునే చుట్టుపక్కల వాళ్ళు వాళ్ళ అనుమానాలతో నన్ను పీక్కుతిన్నారు. నా పరువు, నా గౌరవం, నాకున్న హోదా ఇవన్నీకూడా వాళ్ళ అనుమానాలకు, నీకున్న అపనమ్మకాల మధ్య నిలువునా ఊగిలడి పోయాయి!''

ఈ మధ్య కాలంలో జరిగినవి, కాదు నేను ఒక జీవచ్ఛవంలా ఎదుర్కొని అనుభవించి అనుక్షణం నాలో నేను కుమిలిపోయి కుళ్ళి పోయేటట్టుగా చేసిన సంఘటనలన్నింటినీ అక్షరం అక్షరం వర్ణించి చెప్పాను.

మా మామగారు తలొంచుక్కూర్చుని వింటున్నారు. చివరకు అంతా చెప్పి నన్ను నేను నిగ్రహించుకోటానికి ఒక్క క్షణం ఆగాను.

సున్నితమైన ఆలోచనలతో, మృదువైన మాటలతో మాట్లాడటానికి ప్రయత్నం చేయసాగాను.

''చూడు రోహిణీ! భర్తకు భార్యకు మధ్య ఉండాల్సింది ఒక్క ప్రేమ, ఆప్యాయతలే కావు. ఒకరంటే ఒకరికి నమ్మకం. పుట్టింటికెళ్ళే ప్రతి ఆడదానికీ భర్త వేళకు ఇంటికి రావాలని, పూటకింత కడుపు నిండా తినాలని, కంటినిండా నిద్రతో హాయిగా ఆరోగ్యంగా ఉండాలనే ఆత్రుత ఉంటుంది, ఉండాలి.''

నా మాటలు రోహిణికి పూర్తిగా అర్థమవుతున్నాయనే చెపుతున్నాను. ''కాని, తనలోని ఆదుర్దా ఇరుగు పొరుగు వాళ్ళకి చెప్తున్నప్పుడు అది అర్థం లేని అనుమానాలకు, సందేహాలకు అవకాశమిస్తే అది భర్తమీద తనకుండే అపనమ్మకాన్ని తెలియచేస్తుంది. ఇప్పుడు నువ్వు చేసిన పని అదే.''

''అవునమ్మా రోహిణీ. నీ భర్త గురించి నీకున్న ఆదుర్దా, భక్తి శ్రద్ధలు ఇంకొకరికి అర్థమవ్వాలంటే నువ్వు ఎంతో జాగ్రత్తగా మాట్లాడాలి. నీ ఆలోచనలు మంచివే అయినా నువ్వు చేసిన ప్రయత్నాలవలన చుట్టుపక్కల వాళ్ళకి అతను అనుమానాస్పదంగా కనిపించాడు. అందుకు నువ్వు అవకాశమిచ్చావు.'' అతి మెల్లగా మృదువుగా కూతురి తప్పును ఆయన వివరించారు. రోహిణి తన తప్పును గుర్తించినట్టుగా తల వంచుకుని ఆలోచిస్తోంది.

''ఈ సమాజంలో ప్రతి భార్య తను సీతాదేవిలా ఉండాలని ఎలా కోరుకుంటుందో అలాగే ప్రతి భర్త తను రాముడిలా బ్రతకాలని అనుకుంటాడని, వాళ్ళకీ కొన్నినిర్ణయాలు నియమాలు ఉంటాయని ముఖ్యంగా నీలాంటి భార్యలు అర్థం చేసుకుని మరీ ప్రవర్తించాలి. ఏది ఏమైనా, భార్యా భర్తలకు ఒకరిమీద ఒకరికున్న అపనమ్మకాలు, ఆత్మీయతా, అసహ్యం ఇవన్నీకూడా వాళ్ళిద్దరి వరకే పరిమితమై, వాళ్ళిద్దరి మధ్య బ్రతకాలి, చచ్చిపోవాలి కూడా. అప్పుడే వాళ్ళిద్దరి కథ ఆ ఇంట్లోనే ఉంటుంది లేకపోతే వీథిలో ఉంటుంది.''

రోహిణి కళ్ళనుంచి వస్తున్న నీళ్ళు ఆమెలోని పశ్చాత్తాపాన్ని తెలియ చేస్తున్నాయి. ★

ఉచితము! ఉచితము!

తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపురంగును మా ప్రఖ్యాత మందు ఐదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారము నిమిత్తం ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:

BHARAT AYURVEDASHRAM
P.O. Katri Sarai (Gaya)


కండ్లకలక మంటలు
పుసికట్టుట అంటుకోటు
మొ॥ కండ్లజబ్బులకు
ఐకోల్డ్ లోషన్
Manufacturers
THE EYE COLD LOTION DEPOT
PB NO 2 PRODDATUR Andhra Pradesh


డా. పి.వి.కె. రావ్, B.A.
సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్ - వైద్యాచార్య)
వివాహము వాయిదా వేయ నవసరము లేదు మరబ్యాస ములవలన కలిగిన నరముల బలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ...
రావూస్ క్లినిక్,
బి.ఎ.రోడ్, తెనాలి. ఫోన్: 700.

ప్రఖ్యాతి చెందిన!
ఘటాను మిల్లు వారి
★100% పాలియెస్టర్ చీరలు
★ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రెస్ మెటీరియల్సు, టెరి రూబియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు ... వగైరాలకు
విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లువస్త్రముల షోరూమ్
డి.డి. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట ... విజయవాడ-2